ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉంది

- మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

ఎస్సీ మోర్చ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 23 : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారని, వర్గీకరణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాళికాంబ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ మోర్చ సమ్మేళనానికి ఆమె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్‌తో కలిసి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో 60ఏండ్లు అధికారంలో ఉండి మాదిగలకు చేసింది శూన్యమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా కోసం మోదీ పాలన సాగుతున్నదని, బీజేపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు MD Taqi S/o Abdul Wahid, age 36 years, Occ: Business, R/o H.No.1-6-64/10/A, Ward 6, Ashoknagar, Narayanpet Dist. **Applicant / Borrower,** MD. Taqi S/o Abdul Wahid,age 36 years, Occ: Business, R/o H.No.1-6-64/10/A, Ward 6, Ashoknagar, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Plot bearing No. 14 & 15, constructed in residential plots admeasuring 188.88 Sq.Yrds, out of Sy.No.228, situated at Vallampalle Shivar, Real Township Block-B, Narayanpet Dist., which is bounded as under; **East:** 25 Feet Road, **West:** 25 Feet Road, **North:** Others Land, **South:** Plot No.13 & 16.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 23 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 26వ తేదీన మహబూబ్‌నగర్ లోని క్లాక్‌టవర్ వద్ద నిర్వహించనున్న కేసీఆర్ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మాచారం, పోలేపల్లి గ్రామా ల ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కేసీఆర్ పర్యటన నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రవి, తిరుపతయ్య, రవిగౌడ్, నాగయ్య, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
I.A.No. 1089 of2023
In
OS No. 489 of 2022

Between:-
Palakonda Ramulu And another
... Petitioners/ Plaintiffs
And
Palakonda Ramchandraiah And others
... Respondents / Defendants
Smt. Indiramma and others
... Respondents/Proposed Defendant Nos.31 to 49

To
R-32. Smt.Arunamm.a, D/o. Narayana, Aged about 48 years, Occ; Housewife, R/o.H.No.5-37, Old·Bazar, Near Jamma Masjid, Jadcherla - 509 301.
R-33 Smt.Swarnalatha, D/o. Narayana, Aged about 46 years, Occ; Housewife, R/o. H.No. 5-37, Old Bazar, Near Jamma Masjid, Jadcherla - 509 301
R-45 Smt.Kolla Yamuna @ Marri Yamuna, W /o. Harish Kolla, & D/o.Srinivas Rao, Aged about 32 years, Occ: Housewife, R/ o.Flat No.408, Sai Brudavan Apartment, Manikonda, Hyderabad
.. Proposed Respondents N o.32, 33 and 45/ Proposed Defendants No.32, 33 and 45

Take notice that the Petitioners/Plaintiffs in the above case filed the above Petition Under Order-1 Rule 10 r/w Sec.151 of C.P.C. & r/w Rule - 28 of C.R.P. against you and others for impleading in the above suit and the said Petition is stands posted to **07/06/2024** for your appearance and Counter if any. Hence, make it convenient to appear either in person or through an Advocate on the said date i.e. **07/06/2024** at 10.30 a.m., failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF THE COURT)
Sd/- **M/s. Ponnam Ashok Goud, G.Sangamesh Goud, V.Bala Prasad, E.Raja Narsimha,** Advocates
Counsel for the Petitioners/Plaintiffs

పెద్ద ఎత్తున తరలిరావాలి

నవాబ్‌పేట, ఏప్రిల్ 31 : ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటనకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు కోరారు. గురుకుంటలోని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ అనంతయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ శీనయ్య, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాంప్రసాద్, నాయకులు చందర్‌నాయక్, గోపాల్‌గౌడ్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Palepalli Ramesh S/o Polepalli Pedda Veeranna, age 41 years, Occ: Business, R/o H.No. 1-99/A, Mallepalli Village, Doma Mandal, Vikarabad Dist. **Applicant / Borrower,** Smt. Polepalli Gouri W/o Polepalli Ramesh, age 36 years, Occ: Business, R/o H.No.1-99/A, Mallepalli Village, Doma Mandal, Vikarabad Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No. 116 admeasuring 201.00 Sq. Yrds., out of Sy.No.1738/1/1/2, 1738/3a/2, 1738/5/2/2, 1738/2/2, 1738/3/1/2 Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.117, **West:** Plot No.115, 114, 113, **North:** 20 Ft. wide road, **South:** Others land.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Srinivas Thuppudu S/o Venkataiah, age 37 years, Occ: Business, R/o H.No.9-114, Telugu Street, Kosgi Vil & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.03 admeasuring 111.11 Sq. Yrds., out of Sy.No.1872/a, 1872/A situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 23 Ft wide road, **West:** Others land, **North:** Plot No.3/A, **South:** 23 Ft. wide road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ప్రగతికి ప్రేరణ పుస్తకమే

పాలమూరు, ఏప్రిల్ 23 : జిల్లా కేంద్రంలోని లుంబినీ పాఠశాలలో మంగళవారం తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపూరం జనార్దన్ అధ్యక్షతన ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి హాజరై మాట్లాడారు. ఆ యుధాల కంటే గొప్పది, సమాజ మార్పునకు ప్రముఖపాత్ర పోషించేవి పుస్తకాలేనని అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రముఖ గాయిని పద్మావతి కవి సమ్మేళనం నిర్వహించారు. జిల్లాకు చెందిన 40మంది కవులు పుస్తకం యొక్క గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రముఖులు లక్ష్మణ్‌గౌడ్, ఖాజా మైనొద్దీన్ పాల్గొన్నారు.

SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS12UB-3275	MAHINDRA XYLO-P	2017

పై వాహనం తేది : 27-04-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, పటాన్‌చెర్వు, హైదరాబాద్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
H.No.1-5-41, 2nd Floor, Newtown, Mahabubnagar - 509001.
Telangana, Ph. 08542-293147

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఘనంగా హనుమాన్ జయంతి

- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- పలు చోట్లా శోభాయాత్రలు

జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర

పాలమూరు/మరికల్/ధన్వాడ/దేవరకద్ర/దేవరకద్ర రూరల్/ దామరగిద్ద/ నారాయణపేట టౌన్/ మక్తల్/ జడ్చర్ల, ఏప్రిల్ 23 : మహబూబ్‌నగర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మరికల్‌లో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ధన్వాడ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవరకద్రలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. అదేవిధంగా కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోనూ హనుమాన్ జయంతిని నిర్వహించారు. దామరగిద్దలోని సంజీవరాయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విఠలాపూర్‌లో బండలాగుడు పోటీలు, రెట్టపట్ల పోటీలు చేపట్టారు. నారాయణపేట పట్టణంలోని బారంబావి నుంచి గొడుగుగేరి హనుమాన్ మందిరం వరకు హనుమాన్ విగ్రహంతో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డోలారోహణం నిర్వహించారు. మక్తల్, జడ్చర్ల, నవాబ్‌పేట్ తదితర పట్టణాల్లో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించగా వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోకపోతే చర్యలు

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 23 : పనితీరు మార్చుకోకపోతే శాఖపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్రీహర్ష హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో సెర్ఫ్ కార్యక్రమాలపై డీపీఎంలు, సీసీలతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలోని నలుగురు డీపీఎంలు ప్రతి గ్రామైక్య సంఘాన్ని పరిశీలించి ఆయా సంఘాల్లో పొదుపు, అప్పుల వివరాలతోపాటు కార్యక్రమాల నివేదికను వచ్చే నెల 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. మక్తల్, కోస్గి సీసీలకు మెమోలు జారీ చేయాలని డీఆర్డీవో రాజేశ్వరికి సూచించారు. జిల్లాలో సీఐఎఫ్ రికవరీ ఎందుకు చేయలేదని, మద్దూర్, కోస్గి మండలాల్లో తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ధన్వాడ మండలంలో సీఐఎస్ రికవరీ చేయకపోతే సీసీలకు మెమోలు ఇవ్వాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేసిన పనులను బిల్లులు వెంటనే ఇవ్వాలని, ఎక్కడైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే ప్రారంభించాలన్నారు. ఇది వరకే అన్ని పాఠశాలలకు తాను నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, డిప్యూటీ డీఆర్డీవో అంజయ్య, డీపీఎంలు, సీసీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

జీవవైవిధ్య సంరక్షణ అందరి బాధ్యత

- పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, ఏప్రిల్ 23 : జీవవైవిధ్య సంరక్షణ అందరి బాధ్యతని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని పీయూలో మంగళవారం ఆకాడమిక్ ఆడిటోరియంలో జీవ వైవిధ్య సంరక్షణ నూతన పోడకలు-సుస్థిరాభివృద్ధి అనే అంశంపై ఒక్క రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీయూ రిజిస్ట్రార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, వాతావరణంలో అసమతుల్యత ఏర్పడినప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయన్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శైలజ మాట్లాడుతూ అంతరించిపోతున్న వృక్ష, జంతు సంపదను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ పుష్పలత, ఈసీ మెంబర్ నూర్జహాన్, కిశోర్, చైర్మన్ చంద్రకిరణ్, వైస్ చైర్మన్ కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్‌సింగ్, రాణెమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట, ఏప్రిల్ 23 : 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా పట్టణంలో బుధవారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ మహ్మద్ రఫీ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. యాదగిరి రోడ్ ఫీడర్ కింద గల సత్యనారాయణ టెంపుల్ రోడ్, పగిడిమారి, డంపింగ్‌యార్డు, యాగ్లీర్‌రోడ్, ప్రతిభ కాలేజీ వెనుక భాగం, శాతవాహన కాలనీ, ఎస్సీ కాలనీ, పళ్ల హనుమాన్ టెంపుల్, గురుకుల స్కూల్ రోడ్, ప్రభుత్వ దవాఖాన, వెజిటెబుల్ మార్కెట్ ఏరియా, బురుడువాడి, మ్యాదరగేరి, కిందిగేరి, బాహర్‌పేట్, మహంకాళి వీధి, ఓపెన్‌వెల్ ఏరియా, జంగిడిగడ్డ, పళ్ల ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుణాత్మక విద్య అందించాలి

పాలమూరు, ఏప్రిల్ 23 : విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు బోయపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో హెచ్ఎంలు హేమచంద్రుడు, తిరుమలయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీస్కూల్ మేళా

ఊట్కూర్, ఏప్రిల్ 23 : మండలంలోని నిడుగుర్తి అంగన్‌వాడీ కేంద్రం-2లో మంగళవారం ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలు, కృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత, అంగన్‌వాడీ టీచర్ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

'ఉపాధి' లో కూలీల సంఖ్య పెంచాలి

- డీఆర్‌డీవో రాజేశ్వరి



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో రాజేశ్వరి

మాగనూరు, ఏప్రిల్ 23 : ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచి ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్‌డీవో రాజేశ్వరి అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని పేగడబండ, అడవిసత్యారం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ డబ్బులు సకాలంలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అడవిసత్యారం ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీవో హరీశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

దేవరకద్ర, ఏప్రిల్ 23 : జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ఎంపీడీవో ఆదేశించారు. మంగళవారం మండలంలోని నాగారం, గూరకొండ గ్రామాల్లో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఉపాధి కూలీలకు ప్రతి రోజూ రూ.300 వేతనం లభిస్తుందని చెప్పారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్సై వనజారెడ్డి

ర్యాగింగ్ చేస్తే చర్యలు

పాలమూరు, ఏప్రిల్ 23 : విద్యార్థులు కలిసిమెలిసి ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్సై వనజారెడ్డి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల యాంటీ ర్యాగింగ్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒకరినొకరు విమర్శించుకోవడం, దూషించుకోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో మెలగడం ద్వారా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చన్నారు. అనంతరం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విలియమ్ షేక్స్పియర్ జన్మదినం సందర్భంగా ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్ ఉషాలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యార్థులపై శ్రద్ధ అవసరం

ప్రోగ్రెస్ కార్డులు అందజేసిన డీఈవో రవీందర్

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 23 : వేసవి సెలవుల్లో విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో రవీందర్ అన్నారు. జడ్చర్ల మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పేరెంట్స్, టీచర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ వేసవిలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం రెండు గంటలపాటు ఉపాధ్యాయులు ఇచ్చిన అంశాలను తల్లిదండ్రులు పిల్లలతో చదివించడం, రాయించడం చేయాలన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో వడదెబ్బకు గురికాకుండా చూడాలన్నారు. చెరువులు, స్వీమ్మింగ్‌పూల్స్ వెళ్లే విద్యార్థులపై జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తోడుగా వెళ్లాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ(ఏఏపీసీ) నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో డీఈ వో మొక్క నాటి నీళ్లుపోశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులాదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అనంతప్ప, సీఎంవో బాలుయాదవ్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీలత ఉన్నారు.

వేసవి సెలవులను వృథా చేయొద్దు

ఊట్కూర్, ఏప్రిల్ 23 : విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయొద్దని నిడుగుర్తి యూపీఎస్ హెచ్ఎం లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం విద్యార్థులకు వేసవి సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రగతి నివేదికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 23 : 2023-24 విద్యాసంవత్సరం ముగియడంతో మండలంలోని జాజాపూర్, తిర్మలాపూర్, శేర్నపల్లి, కోటకొండ, కొల్లంపల్లి తదితర పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు ప్రోగ్రెస్‌కార్డులు పంపిణీ చేశారు. అలాగే తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు కనకప్ప, జనార్ధన్ మాట్లాడుతూ వేసవిలో సెలవులలో విద్యార్థులు బయట తిరగకుండా చూసుకోవాలన్నారు.

ఆంగ్లభాష దినోత్సవం

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 23 : ఆంగ్ల రచయిత షేక్స్‌పియర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఆంగ్లభాషపై పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, రమాదేవి, సుభాషిణి, మంజుల, మాధవి, భార్గవీలత, జగన్, అనిత, శ్రావణి, ప్రతాప్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఏప్రిల్ 23 : 2024-25 సంవత్సరంలో యువతకు మూడేండ్లపాటు టెక్స్ టైల్స్ డిప్లొమా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ఒడిశా రాష్ట్రంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు బాబు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణకు 9 సీట్లు కేటాయించడం జరిగిందని, ఇందులో ఒకసీటు ఈడబ్ల్యూఎస్ కేటగిరికి రిజర్వ్ చేయబడిందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 16-7-2024 నాటికి బీసీ జనరల్ వారు 15 నుంచి 23ఏండ్లలోపు, ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు 15 నుంచి 25ఏండ్లలోపు వారై ఉండన్నారు. ఆసక్తి గల వారు The Principal SPKM Indian Institute of Handloom Technology Venkategiri 524132 అనే చిరునామాకు 10-6-2024లోపు పంపించాలన్నారు. ఇతర వివరాలకు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

పోలింగ్‌బూత్‌ల పరిశీలన

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 23 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ బూత్‌లో వసతులను మున్సిపల్ కమిషనర్ రాజయ్య మేనేజర్ నరేశ్‌తో కలసి ఆయన మంగళవారం పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాలను తెలుసుకొని అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రైవేట్ దవాఖాన సీజ్

మిడ్జిల్, ఏప్రిల్ 23 : మిడ్జిల్‌లో రమేశ్ ప్రజావైద్యశాలను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డాక్టర్ శివకాంత్ తెలిపారు. వారం రోజుల కిందట వేములకు చెందిన మహిళ అబార్షన్ వికటించడంతో మృతిచెందింది. ఈ ఘటనపై విచారణ చేసిన వైద్యాధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న డాక్టర్‌కు నోటీసులు అందజేసి సీజ్ చేశారు.



అన్నాసాగర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

26న కేసీఆర్ రోడ్ షో

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 23 : జిల్లాకేంద్రంలో ఈనెల 26న నిర్వహించే కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్